# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 24 మార్చి 2025 | పేజీలు 8





# భద్రాచలం బ్రహ్మోత్సవాలకు రండి

## సీఎంను ఆహ్వానించిన మంత్రి సురేఖ, ఆలయ అధికారులు

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించనున్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, భద్రాచలం దేవస్థానం అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కూడా రావాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆదివారం సీఎం నివాసంలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన భూసేకరణ,

-2 లో

# దక్షిణాది సీట్లు తగ్గిస్తే ఊరుకోం..

## బండి సంజయ్ వ్యాఖ్యలు దురదృష్టకరం



**హైదరాబాద్ పెన్ పవర్:** డీలిమిటేషన్?కు వ్యతిరేకంగా చెన్నైలో జరిగిన దక్షిణాది రాష్ట్రాలు అఖిలపక్ష సమావేశాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ దొంగల సభగా విమర్శించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ బండి సంజయ్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఆదివారం (మార్చి 23) ఆయన కరీంనగర్లో మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్?కి తమిళనాడులో జరిగిన దక్షిణాది రాష్ట్రాల అఖిలపక్ష సమావేశం దొంగల సభ లాగా కనిపించడం దురదృష్టకరమని.. ఆయనకు ప్రజాస్వామ్యం మీద విశ్వాసం లేనట్లు అనిపిస్తుందని అని అన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య తగ్గిస్తే ఊరుకోమని తేల్చి చెప్పారు. పెరగబోయే పార్లమెంటు నియోజక వర్గాల సంఖ్య ప్రస్తుతం ఉన్న సంఖ్యకు అనుగుణంగా ఉండాలని.. దక్షిణాదిలో జనాభా తగ్గిందనే కారణంగా సీట్లు తగ్గిస్తే మంచిది కాదని పేర్కొన్నారు. లేదంటే 25 ఏళ్ల పాటు డీలిమిటేషన్ వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉత్తరప్రదేశ్లో పెరిగిన సంఖ్యకి అనుగుణంగా తెలంగాణలో ఎంపీ సీట్లు పెరుగుతాయా లేదా బండి సంజయ్ చెప్పాలని నిలదీశారు. ఐబీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏళు ‌ పూర్తి అయిన సందర్భంగా కేటీఆర్ కరీంనగర్?కు రావడం బాగానే

-2 లో

# కేటీఆర్ సూర్యాపేటలో ఏం మాట్లాడారో ఆయనకే అర్థం అయ్యిందో లేదో



**హైదరాబాద్ పెన్ పవర్:** కేటీఆర్ సూర్యాపేట లో ఏమి మాట్లాడాడో కనీసం ఆయనకైనా అర్థం అయ్యిందో కాలేదోనని విమర్శించారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. %హాదీజ% ఘటనపై రాజకీయం చేయడం తగదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైయస్ఆర్ హయాంలో ఎస్ఎల్బీసీ ప్రారంభిస్తే.. బీఆర్ఎస్ పదేండ్లు పాలించి పూర్తి చేయలేకపోయింని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. %దీ=హా% వల్లనే శ్రీశైలం ఎడమగట్టు కెనాల్ టన్నెల్ కూలిపోయిందని .. చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ ఎల్ బీ సీ విషయం లో సోమవారం (మార్చి 24) సీఎంతో మీటింగ్ సమావేశం అవుతామని చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు, మిషన్ భగీరథ, సాగునీరు, రహదారుల స్థితిగతులపై ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం, నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లా నుంచి ముప్పై ఆరు సీట్లు గెలిచామని

-2 లో



# నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్ల నిర్మాణమే లక్ష్యం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో వచ్చే నాలుగేళ్లలో పేదలకు 20 లక్షల ఇళ్లను నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భద్రాచలంలో రెండో దశలో మంజూరైన 117 రెండు పడక గదుల ఇళ్లను ఆదివారం ఆయన ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో

-2 లో

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో శనివారం (మార్చి 23) రాత్రి కురిసిన ఆకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను హరీష్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడగండ్ల వాన వల్ల పంట నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు వెంటనే

-2 లో

# నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్ల నిర్మాణమే లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి రూ. 387 కోట్లు మంజూరు చేసిందని వివరించారు. ఉగాది పండుగ లోపు ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, దశలవారీగా వీటిని అందేలా చూస్తామన్నారు. శ్రీరాముడు కొలువైన భద్రాచలంలో ఈ పథకానికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని, దీంతో రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఐటీడీఏ పీఓ రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీఓ కె.దామోదర్‌రావు, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణాది సీట్లు తగ్గిస్తే ఊరుకోం..

## బండి సంజయ్ వ్యాఖ్యలు దురదృష్టకరం

- మొదటి పేజి తరువాయి

ఉంది. బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ కరీంనగర్లో పుట్టింది వాస్తవమే. కేసీఆర్?ను ఇక్కడి ప్రజలు మూడుసార్లు గెలిపించింది కూడా నిజమే. కానీ కరీంనగర్ జిల్లాకు ఆయన ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అందుకే మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో రెండు సీట్లలో ప్రజలు బీఆర్ఎస్ ను ఓడించారన్నారు.

## కేటీఆర్ సూర్యాపేటలో ఏం మాట్లాడారో ఆయనకే అర్థం అయ్యిందో లేదో

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. నల్గొండ జిల్లా ప్రాజెక్ట్ లు తమ హయాంలో పూర్తి చేయడం జరుగుతుందని చెప్పారు. మంత్రి ఉత్తమ్ చొరవతోనే శ్రీశైలం నుంచి రోజుకి ఐదు వేల టీఎంసీ నీళ్లు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆరోగ్యం బాగాలేక పోవడం వల్లనే జగదీష్ రెడ్డి గెలిచారని, జగదీష్ రెడ్డి మంత్రి గా ఉన్నప్పుడు ఏ రోజు ప్రాజెక్ట్ గురుంచి పట్టించుకోలేదని మండిపడ్డారు. నల్గొండ జిల్లాలో తాము చేసిన అభివృద్ధే కనిపిస్తోందని, జగదీశ్ రెడ్డి చేసిందేమీ లేదని అన్నారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ ని తామే పూర్తి చేసినట్లు తెలిపారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

- మొదటి పేజి తరువాయి

ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్ట వివరాలను సేకరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలకు బీమా కల్పించలేదని.. పంటల భీమా ఉండే ఉంటే రైతులకు ఇంత నష్టం ఉండేది కాదని పేర్కొన్నారు. రైతుబంధు రూపంలో కేసీఆర్ రైతులకు నేరుగా సహాయం చేశాడని కానీ రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ మాట తప్పిందని మండిపడ్డారు. యాసంగి సీజన్ రైతుబంధు రూ.15వేలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అసమర్థ పాలన వల్ల నీళ్లులేక పంటలు ఎండిపోతున్నాయని విమర్శించారు. ఎండల వల్ల పంటలు ఎండిపోయాయని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు ఆడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# భద్రాచలం బ్రహ్మోత్సవాలకు రండి

- మొదటి పేజి తరువాయి

నిధులకు సంబంధించిన వివరాలను అందించాలని అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి శైలజారామయ్యార్, కమిషనర్ శ్రీధర్, ఆలయ ఈవో రమాదేవి ఉన్నారు.

**ఆగాఖాన్ నెట్‌వర్క్ నూతన ఛైర్‌పర్సన్‌కు సీఎం అభినందన.**

షియా ఇస్మాయిలీ ముస్లిం సమాజానికి 50వ వారసత్వ ఇమామ్‌గా, ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ (ఏకేడీఎన్) నూతన ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్స్ రహీం ఆగాఖాన్‌కు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణలో చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణ, విద్య, అభివృద్ధి కోసం ఏకేడీఎన్ చేస్తున్న కృషి అమూల్యమైందన్నారు. రహీం ఆగాఖాన్ నాయకత్వంలో రాష్ట్రానికి ఏకేడీఎన్ సహకారం మరింత బలోపేతం కావాలని సీఎం ఆకాంక్షించారు.

**అర్చకుల వేతనాల పెంపునకు కృషి: కొండా సురేఖ**

తెలంగాణ ధూపదీప నైవేద్య అర్చక సంఘం రూపొందించిన విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. కొత్త సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇందుకు అర్చకులు దీవెనలు ఇవ్వాలన్నారు. అర్చకులకు నెలనెలా వేతనాలు ఇస్తున్నామని, ధూపదీప నైవేద్య అర్చకులకు వేతనాల పెంపుదలకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ మాట్లాడుతూ.. అర్చకుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్, కమిషనర్ శ్రీధర్, అదనపు కమిషనర్ కృష్ణవేణి, రీజినల్ కమిషనర్ రామకృష్ణారావు, సంఘం నేతలు ప్రసాద్‌శర్మ, వెంకటాద్రిస్వామి, హరికిషన్, ఫణికుమార్, అమరేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది బ్రహ్మోత్సవాలు - కిటకిటలాడుతున్న శ్రీశైలం

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీశైల క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. ఆదివారం వారాంతపు సెలవు కావటం, ఉగాది బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండటంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. శ్రీగిరులు శివనామ స్మరణతో మార్మోగుతున్నాయి. ఆలయం వద్ద క్యూ కాంప్లెక్స్?లు నిండిపోయాయి. ఐదు రోజులు స్పర్శ దర్శనాలు రద్దు : శ్రీశైల క్షేత్రానికి భక్తుల తాకిడి పెరిగింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు తరలి వస్తున్నారు. ఈనెల 27 నుంచి 31 వరకు శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు స్పర్శ దర్శనాలు నిలిపివేయనున్నారు. స్పర్శ దర్శనాలు చేసుకోవాలనుకునే భక్తులు వారం రోజుల ముందు నుంచే శ్రీశైలానికి క్యూ కట్టారు. ఓ వైపు వారాంతాల్లో వచ్చే భక్తులు, మరోవైపు స్పర్శ దర్శనార్థం వచ్చే భక్తులతో శ్రీగిరులు కిక్కిరిసిపోయాయి. పాతాళగంగలో పుణ్యస్నానాలు : ఏటా ఉగాది బ్రహ్మోత్సవాల్లో కన్నడ భక్తులే అధిక సంఖ్యలో పాల్గొంటారు. కర్నాటక నుంచి కర్నూలు, నంద్యాల జిల్లాల మీదుగా నల్లమల అటవీ ప్రాంతం గుండా కాలి నడకన శ్రీశైలం చేరుకుంటారు. భక్తి శ్రద్ధలతో





పాదయాత్ర చేస్తారు. వీరి పాదయాత్ర వారం రోజుల ముందు నుంచే ప్రారంభమైంది. కాలి నడక భక్తుల కోసం కైలాసద్వారం – భీముని కొలను మార్గంలో 6 చోట్ల మంచి నీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి దర్శనాల కోసం బారులు తీరారు.

కిలోమీటర్ల మేర వాహనాలు : దోర్నాల, తెలంగాణ వైపు నుంచి వందల సంఖ్యలో వాహనాలు రావడంతో ట్రాఫిక్ స్తంభించింది. శ్రీశైలం ముఖద్వారం నుంచి కిలోమీటర్ల మేర వాహనాలు ఆగిపోయాయి. భక్తుల తాకిడి ఎక్కువ కావడం

వల్లే ట్రాఫిక్ సమస్య తలెత్తినట్లు దేవస్థానం అధికారులు చెబుతున్నారు. ట్రాఫిక్ లో చిక్కుకున్న భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భక్తుల రద్దీతో ఆలయ పరిసరాలు, క్యూ కాంప్లెక్స్ లు నిండిపోయాయి. అధికారులు అల్పాహారం, మంచినీరు, మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నారు. మల్లన్న దర్శనానికి 5 గంటలకు పైగా సమయం పడుతుందని వెల్లడించారు.

# దక్షిణాదిలో భాజపా బలపడకూడదనే పునర్విభజనపై దుష్ప్రచారం

**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణాది రాష్ట్రాల్లో భాజపా బలపడకూడదనే డీఎంకే, కాంగ్రెస్, భారాసలు కలిసి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై దుష్ప్రచారం చేస్తున్నాయని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి మండిపడ్డారు. డీలిమిటేషన్ అంశంపై చెన్నైలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్, భారాసలు పోటీపడి మాట్లాడటంతో వాటి మధ్యనున్న పాత బంధం, వాటి నిజస్వరూపం మరోసారి బయటపడ్డాయని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. “నియోజకవర్గాల పునర్విభజన జరగాలంటే మొదట జనాభా లెక్కల సేకరణ జరగాలి. పార్లమెంటులో చట్టం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర కీలకం. ఇవేవీ లేకుండానే నియోజకవర్గాల పునర్విభజనతో ప్రజలకు ఏదో అన్యాయం జరగబోతోందంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, భారాస నేత కేటీఆర్ ఒకే సమావేశంలో పాల్గొని ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నాం. వారి ఆరోపణలన్నీ అసత్యాలే. పునర్విభజనపై పార్లమెంటులో గానీ, క్యాబినెట్‌లో గానీ ఇప్పటివరకు ఎలాంటి చర్చ జరగలేదు. దక్షిణాదిలో భాజపా పుంజుకోవద్దన్న దురుద్దేశంతోనే ఇలా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ సీఎం దుష్ప్రచారం చేయడం బదులు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టిపెడితే బాగుంటుంది. భారాస, కాంగ్రెస్ మధ్య సయోధ్య కుదిర్చేందుకు మజ్లిస్ ప్రయత్నిస్తోంది. భారాస, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటైనా ప్రజల మద్దతుతో ఆ పార్టీలను భాజపా ఎదుర్కొంటుంది. తమిళనాడులో స్టాలిన్ కుటుంబంపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది. దక్షిణాది ప్రజల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో గెలిచేలా, తమిళనాడులో మరింత పట్టుసాధించేలా అంకితభావంతో పనిచేస్తున్నాం” అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్.. తెలంగాణ హైకోర్టులో ప్రభాకర్ ముందస్తు బెయిల్ పిటిషన్




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ పాలిటిక్స్?ను షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసు ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్?ప్రభాకర్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో పోలీసులు అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. ముందస్తు బెయిల్ పిటిషన్లో ప్రభాకర్ కీలక విషయాలు పేర్కొన్నారు. ప్రస్తుతం తనకు 65 ఏళ్ల వయసు ఉందని.. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నానని తెలిపారు. అంతేకాకుండా.. తాను వైద్యం కోసమే అమెరికా వెళ్ళినట్టు ఇది వరకే నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేశానని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అమెరికా వెళ్ళిన దర్యాప్తు అధికారితో టచ్?లో ఉన్నానని.. కేసు దర్యాప్తుకు పూర్తిగా సహకరించడానికి సిద్ధమని తెలిపారు. తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధాలు లేవని పేర్కొన్నారు. ఈ కేసులో పోలీసులు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు కాబట్టి తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ దాఖలు చేశానని తెలిపారు. బెయిల్ లభించిన కేసు దర్యాప్తునకు పూర్తిగా సహకకరించడానికి సిద్ధంగా ఉన్నానని పిటిషన్లో పేర్కొన్నారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాజకీయాలను కుదిపేసిన విషయం తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో పలువురు ప్రతిపక్ష నాయకులు, సెలబ్రెటీలు, వ్యాపారవేత్తలు, న్యాయమూర్తులు, బిల్డర్ల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. అప్పటి స్పెషల్ ఇంటలిజెన్స్ బ్యూరో చీఫ్ ప్రభాకర్ రావు పర్యవేక్షణలోనే ఇదంతా జరిగిందని పోలీసులు ఆయనతో పాటు మరో ముగ్గురు అధికారులపై కేసు నమోదు చేశారు. ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్నలు ఈ కేసులో అరెస్ట్ అయ్యి బెయిల్ మీద బయట ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు మాత్రం అమెరికా వెళ్లిపోయారు.

ఫోన్ ట్యాపింగ్ కేసును సీరియస్ గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం.. విదేశాలకు పారిపోయిన ప్రభాకర్ రావు ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్ రావులను తిరిగి ఇండియాకు తీసుకొచ్చేందుకు

ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం సాయంతో ఇంటర్ పోల్ ను ఆశ్రయించింది తెలంగాణ ప్రభుత్వం. ఇటీవలే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీస్ జారీ చేసింది. ఈ నేపథ్యంలో ప్రభాకర్ రావు తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం స్టేట్ పాలిటిక్స్ లో చర్చనీయాంశంగా మారింది. మరీ ప్రభాకర్ రావుకు హైకోర్టు బెయిల్ ఇస్తుందో లేదా చూడాలి.

# యాంకర్ శ్యామలకు కష్ట కాలం.. ఆమె వంతు కూడా రానే వచ్చింది !



**హైదరాబాద్ పెన్ పవర్:** బెట్టింగ్ యాప్స్ కేసులో విచారణకు రంగం సిద్ధమైంది. రేపటి నుంచి ముమ్మరంగా విచారణ సాగనుంది. హైకోర్టు ఆదేశాల మేరకు మార్చి 24న(రేపు) నటి శ్యామల, 25న విష్ణు ప్రియ, రీతూల విచారణ జరగనుంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ చేసిన 11 మందిపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్?లో కేసు నమోదు కాగా ఇప్పటి వరకు టేస్టీ తేజ, కానిస్టేబుల్ కిరణ్, విష్ణు ప్రియ, రీతూ చౌదరిలను పోలీసులు విచారించారు. వీరితో పాటు సన్నీ, అజయ్, సుధీర్ కూడా ఎప్పుడైనా విచారణకు హాజరయ్యే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే హర్ష సాయి, ఇమ్రాన్ ఇంకా పోలీసులకు అందుబాటులోకి రాలేదని సమాచారం. అటు మియాపూర్ కేసులో మొదట బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, మధ్యవర్తులను విచారించే అవకాశం ఉన్నట్లు సమాచారం. సినీ సెలబ్రెటీలు, స్టార్ క్రికెటర్లు, సోషల్ మీడియా ఇన్?ఫ్లుయెన్సర్లు.. వీళ్లకున్న గుర్తింపుతో ప్రజలను విపరీతంగా ఆకట్టుకోగలరు. ఎంతగా అంటే.. వాళ్లు 'ఏది చెప్పినా.. ఏం చేసినా కరెక్ట్?' అనుకునేంత! అలాగని ప్రజలు అమాయకులు కాదు.. కానీ, ఎంతటి విజానవంతులైనా ఇన్?ఫ్లుయెన్స్ చేయగలిగే సత్తా వాళ్లకు ఉంటుంది. ఇది అదనుగా తీసుకున్న బెట్టింగ్ యాప్ నిర్వహకులు, వాళ్లతో ప్రమోషన్లు చేయిస్తున్నారు.

ఇదంతా పక్కన పెడితే.. వాళ్లను నమ్మి బెట్టింగ్ యాప్?లలో డబ్బులు పెట్టి నష్టపోయినవాళ్లు అప్పులపాలయ్యారు. మన తెలంగాణ రాష్ట్రంలోనే ఒక సంవత్సరంలో వంద కోట్లకు పైగా నష్టపోయినట్టు అంచనా. ఆ అప్పులు తీర్చలేక, ఇంట్లోవాళ్లకు చెప్పుకోలేక మానసిక వేదనతో ఆత్మహత్యాయత్నాలు చేస్తున్నారు కొందరు. ఇప్పటికే ఒక్క హైదరాబాద్?లోనే దాదాపు పది మంది ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు చెప్తున్నారు.

## నవంబర్ 24నాటి సంభాల్ అల్లర్ల కేసు..షాహి జామా మసీదు చీఫ్ అరెస్టు



**హైదరాబాద్ పెన్ పవర్:**గత నవంబర్ లో యూపీలోని సంబాల్ లో జరిగిన అల్లర్ల కేసులో సంభాల్ షాహి జమా మసీదు కమిటీ ప్రెసిడెంట్ జాఫర్ అలీని ఉత్తరప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం (మార్చి23) ఉదయం అలీని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో అలీ స్టేట్ మెంట్ ను రికార్డు చేయనున్నారు.

గతేడాది నవంబర్ 24న యూపీలోని సంబాల్ లోని మొఘల్ కాలం నాటి మసీదు సర్వేలో ఘర్షణలు చెలరేగి నలుగ్నురు మృతిచెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ స్థలంలో ఒకప్పుడు పురాతన హిందూ దేవాలయం ఉండేదని దాఖలైన పిటిషన్ తర్వాత సర్వే సమయంలో ఈ ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై దర్యాప్తు చేసేందుకు నలుగురు సభ్యుల కమిటీని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మార్చి 24 న కమిటీ ముందు షాహి జామా మసీదు ప్రెసిడెంట్ జాఫర్ వాంగ్మూలం ఇవ్వనున్నారు. అయితే ఉద్దేశపూర్వకంగా నే కమిషన్ ముందు వాంగ్మూలం సమర్పించకుండా అరెస్ట్ చేశారని అలీ సోదరుడు ఆరోపించారు.

## సూర్యాపేట జిల్లా బీబీ గూడెం వద్ద ఘోర ప్రమాదం.. బస్సు- కారు ఢీకొని ముగ్గురు స్పాట్ డెడ్




**హైదరాబాద్ పెన్ పవర్:**సూర్యాపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చివ్వెంల మండంలోని బీబీగూడెం వద్ద ఆర్టీసీ బస్సు–, కారు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులోని ముగ్గురు అక్కడిక్కకడే మరణించారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయాలపాలైన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంలో కారు తీవ్రంగా ధ్వంసమైంది. మృతుల శరీర భాగాలు చిధ్రం కావటంతో ఘటన స్థలంగా భయానకంగా మారింది. మృతులను ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. గడ్డం రవీందర్ అతడి భార్య రేణుక, కూతురు రితిక (8)గా గుర్తించారు. మృతులను మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని కంఠాయపాలెం వాసులుగా గుర్తించారు పోలీసులు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఐదు వారాల తర్వాత పోప్ ఫ్రాన్సిస్ డిశ్చార్జ్.. గాజాపై బాంబుల వర్షం ఆపాలని ఇజ్రాయెల్‌కు సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:**అనారోగ్యం కారణంగా గత ఐదు వారాలుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పోప్ ఫ్రాన్సిస్ డిశ్చార్జ్ అయ్యారు. రోమ్ నగరంలోని గెమెల్లీ యూనివర్సిటీ ఆస్పత్రిలో పొందుతున్న ఆయనను ఆదివారం (మార్చి 23) వైద్యులు డిశ్చార్జ్ చేశారు. న్యుమోనియా కారణంగా ఫిబ్రవరి 14 న ఆస్పత్రిలో అడ్మిట్ అయిన ఫ్రాన్సిస్ కోలుకున్నారని ఈ సందర్భంగా వైద్యులు తెలిపారు. తనను చూసేందుకు హాస్పిటల్ కు వచ్చినవారికి వీల్ చైర్ లోనే ఉండి అభివాదం చేశారు పోప్. అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. ఆ తర్వాత మధ్యాహ్నం హాస్పిటల్ నుంచి భారీ భద్రత నడుమ వాటికన్ సిటీలోని కాసా సాంట మార్ట హోమ్ కు తీసుకెళ్లారు.

**ఎయిర్ స్ట్రైక్ కు ఇజ్రాయెల్ ముగింపు పలకాల్సిందిగా పిలుపు:**

ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాక పోప్ ముందుగా గాజా స్ట్రిప్ అంశంపై స్పందించారు. గాజాపై ఇజ్రాయెల్ బాంబుల వర్షం ఆపాలని, వేల మంది అమాయకులు బలి అవుతున్నారని, ఈ యుద్ధం వెంటనే ఆపాల్సిందిగా కోరారు. కాల్పుల విరమణను పాటించాలని, శాంతి చర్చలు జరగాలని సూచించారు. గాజా స్ట్రిప్ లో మానవత్వపు ఛాయలు మళ్లీ పరిమళించాలని, మారణహోమం ఆగాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయంగా ఈ యుద్ధానికి ముగింపు పలికేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## కేటీఆర్ కాన్వాయ్‌లో అపశృతి.. కార్యకర్త అత్యుత్సాహంతో యాక్సిడెంట్.. మహిళా కానిస్టేబుల్‌కు గాయాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ కాన్వాయ్ లో అపశృతి చోటుచేసుకుంది. కరీంనగర్ లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సన్నాహక కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో కార్యకర్తకు చెందిన బైక్ మహిళా కానిస్టేబుల్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహిళా కానిస్టేబుల్ పద్మజ కాలు విరిగింది. దీంతో వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. యాక్సిడెంట్ కు కారణమైన శ్రీకాంత్ అనే కార్యకర్తను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. శ్రీకాంత్ బండిని స్వాధీనం చేసుకున్నారు. కానిస్టేబుల్ పద్మజను స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# హనుమకొండ-కరీంనగర్ హైవేపై ఘోరం.. యాక్సిడెంట్ వల్ల ఫుల్ ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఘోర రోడ్డు ప్రమాదం కారణంగా హనుమకొండ-కరీంనగర్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. హసన్ పర్తి పెద్ద చెరువు మూల క్రాసింగ్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో టూవీలర్?ను టిప్పర్ లారీ ఢీ కొట్టింది. తీవ్ర గాయాలతో దుర్గం పవన్, పొతు మహేష్ అనే ఇద్దరు వ్యక్తులు స్పాట్?లోనే ప్రాణాలు కోల్పోయారు. హసన్? పర్తి నుంచి సీతంపేటకు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. హసన్? పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు దడ పుట్టిస్తున్నాయి. సెల్ఫ్?మిస్టేక్స్?తో పాటు ఇతర కారణాల వల్ల యాక్సిడెంట్లు జరుగుతుండగా ఏటా వందల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. నేషనల్? హైవే-563లోని వరంగల్-కరీంనగర్? మార్గంలో ఇటీవల వరుస ప్రమాదాలు జరుగుతున్నాయి. హసన్ పర్తి నుంచి ఎల్కతుర్తి వరకు గతంలో కూడా పెద్ద ఎత్తున ప్రమాదాలు జరగగా అప్పటి అధికారులు



ప్రమాదకరంగా ఉన్న తొమ్మిది మూలమలుపులను గుర్తించారు. ఆయా చోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కాలక్రమేణా బోర్డులు తొలగిపోగా.. ఆ తరువాత ఆఫీసర్లు పట్టించుకోకపోవడంతో ఈ మార్గంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

సూర్యాపేట జిల్లాలో కూడా ఘోర రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని బలి తీసుకుంది. చివ్వెంల బీబీ గూడెం దగ్గర కారును బస్సు ఢీ కొట్టిన ఘటనలో ముగ్గురు చనిపోయారు. ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆర్టీసీ బస్సు-కారు ఢీకొని భార్యాభర్త, 8 ఏళ్ల పాప ప్రాణాలు కోల్పోవడం పెను విషాదాన్ని నింపింది. చనిపోయిన వారిని గడ్డం రవీందర్, రేణుక, రితికగా గుర్తించారు. గాయాలైన వారిని స్థానిక ఏరియా హాస్పిటల్?కు తరలించారు. ఈ ఘటనలో చనిపోయిన ఫ్యామిలీ సొంతూరు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంఠాయపాలెం అని పోలీసులు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లకు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి భూమి పూజ

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. ఆదివారం (మార్చి 23) చెన్నూర్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా పొక్కూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడారు. ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద చెన్నూర్ నియోజకవర్గం పొక్కూరు గ్రామాన్ని ఎంపిక చేసిందని అన్నారు. 261 మంది లబ్ది దారులకు ఇళ్లు మంజూరు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతీ



ఇంటికి రూ.500 లకే గ్యాస్, 200 యూనిట్ ల ఉచిత కరెంటు ను అందిస్తున్నామని తెలిపారు.

కరోనా సమయంలో చాలా మంది ఆస్తులు అమ్ముకొని చికిత్స చేసుకున్నారు. గత ప్రభుత్వం ఆరోగ్య శ్రీ నిదులు పెంచలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద 10 లక్షల రూపాయల వరకు ఉచిత చికిత్స అందిస్తోందని, సీఎం రిలీఫ్ ఫండ్ కిందా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిధులు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. "నేను ఇప్పటి వరకు రోడ్లు, సైడ్ డ్రైన్ పనులకు నిధులు ఇచ్చాము. ఈసారి విద్యా, వైద్యం పైన దృష్టి సారించి అభివృద్ధి చేస్తాము. కేసీఆర్ వచ్చి డబుల్ బెడ్ రూం ఇల్లు ఇస్తానని చెప్పి.. వాళ్ళ కొడుకు కేటీఆర్ కు100 ఎకరాల్లో ఫాం హౌస్ కట్టించాడు" అని అన్నారు. అర్హులు ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం ఇచ్చే రాయితీలు లబ్ది పొందాలని, నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణా ను అరికట్టడం జరిగిందని తెలిపారు ఎమ్మెల్యే వివేక్.

# భోజనం వద్దు.. మాకు గంజాయే కావాలి.. జైల్లో మర్చంట్ నేవీ అధికారి హంతకుల వింత ప్రవర్తన!

- మీరట్‌లో భార్య, ఆమె ప్రియుడి చేతిలో సౌరభ్ రాజ్‌పుత్ అనే మర్చంట్ నేవీ అధికారి దారుణ హత్య
- ఈ కేసులో అరెస్టయిన అధికారి భార్య ముస్కాన్, ఆమె ప్రియుడు సాహిల్
- వారిద్దరూ డ్రగ్స్‌కు బానిసలుగా మారారన్న పోలీసులు
- జైలుకు వచ్చినప్పటి నుంచి అవి లేకపోవడంతో వింతగా ప్రవర్తిస్తున్నారని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** యూపీలోని మీరట్‌లో భార్య, ఆమె ప్రియుడి చేతిలో సౌరభ్ రాజ్‌పుత్ అనే మర్చంట్ నేవీ అధికారి దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టయిన అధికారి భార్య ముస్కాన్, ఆమె ప్రియుడు సాహిల్ జైల్లో వింతగా ప్రవర్తిస్తున్నారని తాజాగా పోలీసులు తెలిపారు. వారిద్దరూ డ్రగ్స్‌కు బానిసలుగా మారారని, జైలుకు వచ్చినప్పటి నుంచి అవి లేకపోవడంతో వింతగా ప్రవర్తిస్తునా న్నరని వెల్లడించారు. నిందితులు ఇద్దరు ప్రతిరోజు మాదకద్రవ్యాల ఇంజెక్షన్లు తీసుకుంటారని గుర్తించామని, అవి లేకపోవడంతో ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. జైల్లో పెట్టిన భోజనం కూడా తినడం లేదని జైలు అధికారులు తెలిపారు. తమకు గంజాయి కావాలని, మత్తు ఇంజెక్షన్లు ఇవ్వాలని అడుగుతున్నారని చెప్పారు. జైలుకు వచ్చినప్పటి నుంచి నిందితుల ఆరోగ్యం క్రమంగా క్షీణించడం మొదలుపెట్టిందని తెలిపారు. దాంతో సాహిల్‌ను ఆస్పత్రికి తరలించగా అక్కడ తీవ్ర గందరగోళం సృష్టించాడని, గంజాయి ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. మానసికస్థితి సరిగా లేకపోవడంతో వారు తోటి ఖైదీలపై దాడి చేసే అవకాశం ఉండడంతో వారిని సపరేట్ గా ఉంచినట్లు తెలిపారు. హత్య సమయంలోనూ సాహిల్ డ్రగ్స్ మత్తులోనే ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం వారిని జైలులోని డీ అడిక్షన్ సెంటర్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నామని చెప్పారు. కాగా, సౌరభ్ రాజ్‌పుత్(29), ముస్కాన్(27) 2016లో ప్రేమ వివాహం చేసుకున్నారు. అతడు మర్చంట్ నేవీలో పని చేసేవాడు. వారికి 2019లో ఒక పాప పుట్టింది. ఆ తర్వాత ముస్కాన్‌కు సాహిల్ (25)తో వివాహేతర సంబంధం ఏర్పడింది. విషయం సౌరభ్ రాజ్‌పుత్‌కు తెలియడంతో వ్యవహారం విడాకుల వరకు వెళ్లింది. కానీ, కూతురు కోసం సౌరభ్ వెనక్కి తగ్గాడు. తర్వాత ఉద్యోగం నిమిత్తం విదేశాలకు వెళ్లిపోయాడు. అయితే, గతనెల కుమార్తె పుట్టినరోజు కోసం తిరిగొచ్చాడు. భర్త అలా తిరిగి రావడం నచ్చని ముస్కాన్.. ప్రియుడితో కలిసి హత్య చేసింది. సౌరభ్ శరీరాన్ని ముక్కలు చేసి, వాటిని ఓ డ్రమ్ములో వేసి సిమెంట్‌తో సీల్ చేసింది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో విషయం వెలుగులోకి వచ్చింది.

# గూగుల్, ఓపెన్ ఏఐపై మండిపడుతున్న హాలీవుడ్ సెలెబ్రిటీలు... ఎందుకంటే...!

- అమెరికా ఏఐ లో ముందుండాలంటే కాపీరైట్ చట్టాలను సడలించాలంటున్న టెక్ సంస్థలు
- గూగుల్, ఓపెన్ ఏఐ ప్రతిపాదనలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న బాలీవుడ్ తారలు
- ట్రంప్ ప్రభుత్వానికి బహిరంగ లేఖ




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రముఖ హాలీవుడ్ నటులు, దర్శకులు, సంగీతకారులు, రచయితల తో సహా 400 మందికి పైగా కళాకారులు ట్రంప్ ప్రభుత్వానికి ఒక బహిరంగ లేఖ రాశారు. ఏఐ శిక్షణ కోసం సినిమాలు, పాటలు, టీవీ సిరీస్ లు, సంగీతం, కళారూపాలకు సంబంధించిన కాపీరైట్ చట్టాలను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్న గూగుల్, ఓపెన్ ఏఐలను అడ్డుకోవాలని కోరారు. అమెరికా ప్రభుత్వానికి లేఖ రాసిన వారిలో నటులు బెన్ స్టిల్లర్, మార్క్ రఫాలో, గాయకుడు పాల్ మెక్ కార్ట్ నీ తదితరులు ఉన్నారు. ఏఐ మోడల్స్ ను మరింత అభివృద్ధి చేసుకునే క్రమంలో కాపీరైట్ చట్టాలను బలహీనపరిచే ప్రయత్నాలు సరికాదని వారు అభిప్రాయపడ్డారు. దీనివలన సృజనాత్మక పరిశ్రమకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఓపెన్ ఏఐ, గూగుల్ వంటి టెక్ సంస్థలు సంస్థలు వినోద రంగానికి చెందిన కాపీరైట్ చట్టాలను సడలించాలని గత కొంతకాలంగా కోరుతున్నాయి. అమెరికా ఏఐ రంగంలో మరింత ముందుండాలంటే కాపీరైట్ చట్టాలను సడలించాల్సిన అవసరం ఉందని వాదిస్తున్నాయి. అయితే, ఈ ప్రయత్నాలను హాలీవుడ్ కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

కాపీరైట్లను బలహీనపరిస్తే అమెరికా ఆర్థిక, సాంస్కృతిక బలం దెబ్బతింటుందని వాదిస్తున్నారు. అమెరికా వినోద రంగం 2.3 మిలియన్ల మందికి ఉపాధి కల్పిస్తోందని, సంవత్సరానికి 229 బిలియన్ డాలర్ల వేతనాలను అందిస్తోందని వారు తమ లేఖలో పేర్కొన్నారు.

గూగుల్ (2 ట్రిలియన్ డాలర్ల విలువ), ఓపెన్ ఏఐ (157 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువ) వంటి టెక్ దిగ్గజాలు తమ ఆదాయాలు, నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ, అమెరికా సృజనాత్మక, మేధో పరిశ్రమలను ఉచితంగా ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక మినహాయింపు కోరుతున్నాయని వారు విమర్శించారు.

## ఖమ్మం జిల్లాలో బాలికను గర్భవతి చేసిన యువకుడు.. న్యాయం కోసం వాటర్ ట్యాంక్ పైకెక్కి..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఓ యువకుడు ప్రేమ పేరుతో గర్భవతిని చేసి పెళ్లికి నిరాకరించాడని బాలిక వాటర్ ట్యాంక్ ఎక్కిన ఘటన ఖమ్మం జిల్లాలో జరిగింది. న్యాయం చేయాల్సిందిగా పోలీసులను ఆశ్రయించగా పోలీసులు సరైన చర్యలు తీసుకోవడం లేదంటూ బాలిక బంధువులు రోడ్డెక్కడం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. స్థానికుల వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన ఓ మైనర్(17)ను గర్భవతిని చేసి పెళ్లికి నిరాకరించాడు జమలయ్య(27) అనే యువకుడు. జమలయ్యపై చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుకు వచ్చారు కుటంబ సభ్యులు, బంధువులు. స్థానిక ఎస్ఐ ఫిర్యాదును తీసుకోకపోవడంతో గ్రామస్తులు ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. తమ ఫిర్యాదు తీసుకోవాలని బాలిక బంధువులు రోడ్డుపైకి ఎక్కి నిరసనకు దిగారు. ఎంతకీ ఎస్సై స్పందించకపోవడంతో పోలీసు స్టేషన్ పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కింది బాలిక. ఆత్మహత్య చేసుకోబోయిన మైనర్ బాలికను స్థానికులు కాపాడారు. యువకుడికి అండగా మాజీ ప్రజాప్రతినిధి, ఐపీఎస్, సి ఐ మొదలైన పెద్దల అండ ఉండటంతో స్థానిక ఎస్సై కేసు నమోదు చేయడం లేదని బాధితులు ఆరోపించారు. బాలిక పై పలుమార్లు అత్యాచారం చేసి గర్భవతిని చేసిన యువకునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాలికకు న్యాయం చేసేవరకు కదిలేదే లేదని ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## కాంగ్రెస్ ప్రభుత్వానివి అన్నీ అబద్ధాలే



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అందరికీ రుణమాఫీ చేస్తామని నమ్మించి మోసం చేశారంటూ ఆయన ధ్వజమెత్తారు. రుణమాఫీ చేస్తామంటూ రేవంత్ రెడ్డి ఎక్కని గుడిలేదని, మొక్కని దేవుడు లేదని, చేయని శపథం లేదని, ఆడని అబద్ధం లేదంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 అబద్ధపు వాగ్దానాలు చేసి అధికారంలోకి రాగానే వాటిని వదిలేసిందని కేటీఆర్ అన్నారు.

**కొందరికే రుణమాఫీ...**

తెలంగాణ రైతులకు ఇందిరమ్మ రాజ్యంలో గుండెల్లో గునపం దిగిందని కేటీఆర్ అన్నారు. వరంగల్ డిక్లరేషన్ కు తూట్లు పొడిచిందన్న కేటీఆర్ అధికారం దక్కిన తర్వాత కొందరికే రుణమాఫీ అంటూ మోసం చేశారన్నారు. ఓట్లు దండుకుంని, ఢిల్లీకి మూటలు పంపుతూ పబ్బం గడుపుకుంటున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కుటుంబంలో ఒకరికే రుణమాఫీ అంటూ కొర్రీలు వేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు.

## హైదరాబాద్‌లో ఇసోంటోళ్లు కూడా ఉన్నారు.. పోలీసులమని బండి ఆపి.. ఐదు లక్షలకు దెబ్బేశారు..!



**హైదరాబాద్ పెన్ పవర్:**ఈజీ మనీ కోసం కేటుగాళ్లు వేశాలు మార్చి అమాయకులను దోచుకుంటున్నారు. తాజాగా పోలీస్ డ్రెస్ లో వచ్చి వాహనాలు తనిఖీ చేస్తూ ఒక అమాయకుడి దగ్గర డబ్బులు కొట్టేశారు. బ్యాగ్ లో డబ్బు ఉండటం చూసి.. ఆ డబ్బుకు లెక్క చెప్పాల ప్రశ్నించి.. స్టేషన్ కు వచ్చి తీసుకెళ్లమని చెప్పి ఉడాయించారు. సదరు బాధితుడు స్టేషన్ కు వెళ్లి అడగగా అసలు వాళ్లు పోలీసులే కాదని తెలిసి షాక్ గురయ్యాడు. ఈ ఘటన సికింద్రాబాద్ బోయిన్?పల్లిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. కంటోన్మెంట్ బోయిన్ పల్లి పోలీస్టేషన్ పరిధిలోని నేతాజీ నగర్ లో అరుణ్ కుమార్.. గ్లోబర్ ప్రైవెట్ లిమిటెడ్ కంపెనీలో ఆఫీస్ బాయ్ గా పనిచేస్తున్నాడు. కంపేనీ మేనేజర్ ఐదు లక్షల రుపాయల బ్యాగు ఇచ్చి సుచిత్రలో అసిస్టెంట్ మేనేజర్ కు అప్పజెప్పి రావలని సూచించాడు. దీంతో శనివారం (మార్చి 23) రాత్రి బ్యాగ్ తో బయలు దేరిన అతన్ని బోయిన్ పల్లి హైవేపై పోలీస్ డ్రెస్ లో ఉన్న వ్యక్తి తో పాటు మరో వ్యక్తి అడ్డగించారు. వాహనం తనిఖీ చేయలంటూ ఆర్ సి, డ్రైవింగ్ లైసెన్స్ పరిశీలించారు. ఆ తర్వాత బ్యాగులో ఉన్న డబ్బు ఎవరిది అని ప్రశ్నించారు. వెంటనే యజమానికి కాల్ చేయగా పోలీస్టేషన్ కు వచ్చి డబ్బులు తీసుకెవెళ్ళమంటూ బ్యాగ్ తీసుకుని వెళ్ళిపోయరు. వెంటనే పోలీస్టేషన్ కు వెళ్ళ అడగగా అక్కడ విధుల్లో ఎవరు లేరని తెలవడంతో షాక్ కు గురయ్యాడు. పోలీసుల రూపంలో వచ్చింది సూడో పోలీసులు అని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ కెమెరాల సహాయంతో పాత నేరస్తుల జాబితాను పరిశీలిస్తున్నారు. నిందితుల కోసం గాలిస్తున్నారు బోయిన్ పల్లి పోలీసులు.

## నటుడు సాయికుమార్‌కు కుమ్రంభీం 2024 నేషనల్ అవార్డు ప్రదానం



**హైదరాబాద్ పెన్ పవర్:**నటుడు సాయికుమార్ కు ఆదివారం (మార్చి 23) కుమ్రంభీం 2024 జాతీయ పురస్కారం ప్రదానం చేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పురస్కారం అందుకున్నారు సాయికుమార్. టెలివిజన్ రచయతల సంఘం అధ్యక్షుడు, డైరెక్టర్ నాగబాల సురేష్ కుమార్ అధ్వర్యంలో అవార్డు ప్రదాన కార్యక్రమం జరిగింది. భారత్ కల్చరల్ అకాడమి హైదరాబాద్, ఓం సాయి ఆర్ట్స్ క్రియేషన్స్, ఆదివాసీ కళా పరిషత్, నవజ్యోతి సాంస్కృతిక సమాఖ్య కలిసి ఈ అవార్డును అందిస్తున్నాయి. హీరో సాయి కుమార్ తో పాటు మోహన్, శివారెడ్డి, పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## గట్ హెల్త్ మన చేతుల్లోనే.. ఇలా తింటే ఇంప్రూవ్ అవుతుంది..!




**హైదరాబాద్ పెన్ పవర్:**గట్ హెల్త్ గురించి వినే ఉంటారు. ఈ మధ్య కాలంలో చాలా పాపులర్ అయ్యింది ఈ టర్మ్. మనిషిలో వచ్చే ఏ జబ్బుకైనా కారణం గట్ హెల్తే అని డాక్టర్స్ చెప్తున్నారు. దీనిపై అవేర్?నెస్ చేయడం కోసం డాక్టర్స్ చాలా వరకు ప్రయత్నం చేస్తున్నారు. గట్ హెల్త్ బాగుంటే.. మన హెల్త్ బాగుంటుంది.. దాదాపు రోగాలు వచ్చే ఛాన్స్ తక్కువ అని చెబుతున్నారు. అయితే ఈ గట్ హెల్త్ ను ఇంప్రూవ్ చేసుకోవాలంటే డైట్, ఫూడ్, మెడిసిన్ తో పాటు మరో చిట్కా గురించి చెబుతున్నారు. తినే పద్ధతి మార్చుకుంటే స్లోగా గట్ హెల్త్ ను ఇంప్రూవ్ చేసుకోవచ్చునని చెబుతున్నారు డాక్టర్లు. అదెలాగో చూద్దాం.

గట్ హెల్త్ అంటే మనిషి ఆహార ప్రక్రియలో పాల్గొనే ముఖ్యమైన ఆర్గాన్స్ కు సంబంధించిన హెల్త్. అంటే జీర్ణకుహరం, జీర్ణాశయం, పెద్దపేగు, చిన్నపేగు మొదలైన అన్నింటిని కలిపి గట్ అంటుంటారు. గట్ ను ఆరోగ్యంగా ఉంచుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటామని వివిధ పరిశోధనలలో తేలింది.

**ఎలా తింటే గట్ హెల్త్ బాగుంటుంది:**

ఇప్పుడున్న ఫాస్ట్ లైఫ్ లో స్పీడ్ స్పీడ్ గా తిని ఇంటినుంచి బయట పడుతుంటారు. స్మార్ట్ ఫోన్, సోషల్ మీడియా వచ్చాక ఎలా తింటున్నామో.. ఏం తింటున్నామో కూడా తెలియని స్థితిలో ఉన్నారు ఈ కాలపు జనాలు. అయితే గట్ హెల్త్ ఇంప్రూవ్ కావాలంటే తినటానికి కూడా ఒక పద్ధతి అవసరమని అంటున్నారు వైద్యులు. గట్ హెల్త్ ఇంప్రూవ్ కావాలంటే స్లోగా.. మెల్లిగా తినాలని సూచిస్తున్నారు వైద్యులు. ఎందుకంటే మన ఆహారం డైజెషన్ (జీర్ణం) నోట్లోనే మొదలవుతుందట. మనం తినే విధానాన్ని ఎంజైమ్ ల విడుదల ఆధారపడి ఉంటుంది. వేగంగా తినటం వలన గట్ బ్యాక్టీరియా సరిగా పనిచేయదు. కార్బోహైడ్రేట్స్ ను కరిగించేందుకు విడుదలయ్యే ఎంజైమ్స్ లో కూడా అసమతుల్యత ఏర్పడుతుంది. వేగంగా తినడంవలన ఒకేసారి జీర్ణాశయంలోకి ఫుడ్ పడిపోతుంది. దీంతో గట్ బ్యాక్టీరియా జీర్ణం చేసేందుకు ఎక్కువ మొత్తంలో శ్రమించాల్సి వస్తుంది. దీని కారణంగా ఎక్కువ మొత్తంలో గ్యాస్ ఉత్పత్తి అవుతుంది. ఇది గ్యాస్ ట్రబుల్ కు దారి తీస్తుందని డాక్టర్లు అంటున్నారు. అందువలన ఎక్కువ సేపు నమిలి తినడంమంచిది. ఎంజైమ్స్ పని సక్రమంగా ఉండటం వలన న్యూట్రిషన్ ను గ్రహించడం తేలిక అవుతుందట. అంతేకాకుండా వేగంగా తినడం వలన గ్యాస్ తో పాటు యాసిడ్ పెరిగి.. హార్ట్ బర్న్ (గుండెలో మంట) సమస్య ఉత్పన్నం అవుతుందట. అంతే కాకుండా దీర్ఘ కాలిక గ్యాస్ట్రిక్ సమస్యగా కూడా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అందువలన బాగా నమిలి తినడం వలన ఎంజైమ్స్ బాగా పనిచేస్తాయి. గట్ బ్యాక్టీరియా పనితీరు బాగుంటుంది. తిన్న ఆహార పదార్థాలు అరుగుదల, సోషణ (%శీఎంశీతీజూట్‌శీఅ%) బాగుంటుంది. బాగా అరగటం వలన విసర్జన అవయవాల పనితీరు కూడా బాగుంటుంది. ఇవన్నీ బాగుంటే గట్ హెల్త్ కూడా బాగుంటుంది. అంటే ఎంత నమిలి తింటే.. ఎంత స్లోగా తింటే గట్ హెల్త్ ను అంతగా ఇంప్రూవ్ చేసుకోవచ్చునట.

వేగంగా తినడం వలన ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతాయో ప్రయోగాత్మకంగా చూపించారు డాక్టర్లు. ఈ వీడియో చూస్తే ఫుల్ క్లారిటీ వస్తుంది.


## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తీవ్ర ఉద్రిక్తత.. ప్రయాణికులతో కిక్కిరిసిపోయిన ప్లాట్‌ఫారమ్స్




**హైదరాబాద్ పెన్ పవర్:**న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. రైల్వే స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్ నంబర్ 12, 13 ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. షెడ్యూల్ ప్రకారం కాకుండా పలు రైళు ఆలస్యంగా నడవటంతో ఒక్కసారిగా ప్రయాణికుల రద్దీ పెరిగింది. దీంతో కాసేపు రైల్వే స్టేషన్లో గందరగోళ పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు అయోమాయానికి గురయ్యారు. శివగంగా ఎక్స్‌ప్రెస్, మగధ్ ఎక్స్‌ప్రెస్, స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, జమ్మూ రాజధాని ఎక్స్‌ప్రెస్, లక్నో మెయిల్ ట్రైన్లు ఆలస్యం కావడంతో ఈ పరిస్థితి తలెత్తింది. వేలాది మంది ప్రయాణికులు తమ రైళ్ల కోసం వేచి ఉండటంతో ప్లాట్‌ఫామ్‌లు కిక్కిరిసిపోయాయి. కుంభమేళా సమయంలో ఇదే రైల్వే స్టేషన్లో తొక్కి సలాట జరిగింది. తొక్కిసలాటలో 18 మంది మరణించగా.. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. ఆ ఘటనను దృష్టిలో పెట్టుకుని వెంటనే అప్రమత్తమైన రైల్వే అధికారులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తక్షణ రద్దీ నియంత్రణ చర్యలను తీసుకున్నారు.

మరోసారి తొక్కి సలాట జరగకుండా రద్దీని నియంత్రించారు. దీనిపై రైల్వే మంత్రిత్వ శాఖ స్పందించింది. రైల్వే స్టేషన్లో తొక్కిసలాట జరగలేదని.. అలాంటి పరిస్థితి కూడా లేదని స్పష్టం చేసింది. "న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో భారీ రద్దీ ఉంది. తొక్కిసలాట లేదా తొక్కిసలాట లాంటి పరిస్థితి లేదు. రిజర్వేషన్ లేని ప్రయాణీకులను అధికారులు హోల్డింగ్ ప్రాంతం గుండా తీసుకెళ్లే ప్రోటోకాల్‌ను ఉపయోగిస్తున్నారు" అని రైల్వే మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# గోలిసోడా హవా..అమెరికా, యూరప్‌లో మస్తు డిమాండ్





**హైదరాబాద్ పెన్ పవర్:**గోలిసోడా..ఈ పానియం గురించి తెలియనివారుండరు. ఒకప్పుడు ఎక్కడ చూసిన ఇదే కనిపించేది. ముఖ్యంగా ఎండాకాలంలో దాహం తీర్చుకునేందుకు ఎక్కువగా గోలి సోడాను తాగేవారు. ప్రధాన సిటీలు, పట్టణాలు, టౌన్లలో బస్టాండ్లు, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ గోలి సోడా దొరికేది..కాలక్రమేణా ఇది కనుమరుగైపోయింది.అయితే గోలిస్సోడా మళ్లీ తిరిగి పునరాగమనం చేస్తోంది. ప్రపంచం మార్కెట్లో గోలిసోడాకు పెరుగుతున్న ఆదరణే ఇందుకు నిదర్శనం. అమెరికా, యుకె, యూరప్ ,గల్ఫ్ వంటి ప్రముఖ అంతర్జాతీయ మార్కెట్లలో మస్తు డిమాండ్ ఉంది. గోలి సోడాను కొద్దిగా అటుఇటు మార్పులతో వివిధ దేశాల్లో గోలిసోడాను తెగ తాగేస్తున్నారట.

పాతకాలం డ్రింక్ అయిన ఈ చల్లని పులుపు, ఉప్పు మిశ్రమ టేస్టీ పానియానికి మళ్లీ ఇప్పుడు ఆదరణ పెరుగుతోంది. అమెరికా, యుకె, యూరప్ ,గల్ఫ్ వంటి ప్రముఖ అంతర్జాతీయ మార్కెట్లలో మస్తు డిమాండ్ ఉంది. గోలి పాప్ సోడా బ్రాండ్ తో భారతీయ గోలిసోడాను ప్రపంచదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అమెరికా, యుకె, యూరప్,గల్ఫ్ దేశాలకు విజయవంతమైన ట్రయల్ షిప్‌మెంట్‌ల తర్వాత భారతదేశ సాంప్రదాయ గోలిసోడాకు ప్రపంచ మార్కెట్లో డిమాండును సూచిస్తుందని ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా కుప్పుకుప్పలుగా పుట్టుకొచ్చిన బేవరేజ్ కంపెనీల తాకిడికి కనుమరుగైన గోలి సోడా పెరుగుతున్న డిమాండ్ స్వదేశీ ఆహారం, పానియాల ఉత్పత్తి, ఎగుమతికి భారత్ చేస్తున్న ప్రయత్నాల్లో ఓ ముఖ్యమైన మైలురాయిగా సూచించింది. గల్ఫ్ లో అతిపెద్ద రిటైల్ మార్కెట్ అయిన లులు హైపర్ మార్కెట్ స్టోర్లలో ఎక్కడ చూసినా గోలిపాప్ సోడా నిల్వలు కనిపిస్తున్నాయి. ఇది గోలిసోడాకు పెరుగుతున్న డిమాండ్ కు సూచిక అని తెలిపింది. యూకెలో కూడా గోలిపాప్ సోడా వేగంగా ప్రజాదరణ పొందింది. ప్రపంచ మార్కెట్లలో గోలి పాప్ సోడాకు పెరుగుతున్న ఆదరణ స్వదేశీ రుచులు అంతర్జాతీయ దిగ్గజాలతో పోటీ పడగలవని రుజువు చేస్తుందని, భారతీయ ఎగుమతులకు కొత్త మార్గాలను తెరుస్తుందని ,ప్రపంచ ఆహార పానీయాల రంగంలో భారతదేశ నాయకత్వాన్ని మరింత పటిష్టం చేస్తుందని తెలిపింది.

# మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పబ్లిక్‌కు అలర్ట్.. ప్రాణం మంచిగ లేదని.. ఈ క్లినిక్‌లకు మాత్రం పోవొద్దు !




**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లా: అర్హత లేకుండా ట్రీట్?మెంట్ చేస్తున్న వాళ్లపై, క్లినిక్‌లపై మేడ్చల్ జిల్లా వైద్య అధికారులు కొరడా ఝుళిపించారు. మేడ్చల్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఉమా గౌరీ అలాంటోళ్ల, క్లినిక్‌ల లైసెన్స్ రద్దు చేశారు. ఈ సందర్భంగా ఉమా గౌరీ మాట్లాడుతూ.. అర్హతకు మించి వైద్యం అందించినా, అనుమతులు లేకుండా హాస్పిటల్స్, క్లినిక్‌లు నడిపినా చర్యలు తప్పవని హెచ్చరించారు.మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచర్లలో ఒక హాస్పిటల్ లైసెన్స్ రద్దు చేసి, రెండు క్లినిక్?లను సీజ్ చేశామని తెలిపారు. అర్హత లేకున్నా వైద్యం అందిస్తున్నారనే ఫిర్యాదుతో తెలంగాణ వైద్య మండలి అధికారులు గురువారం మేడిపల్లి మండలం బోడుప్పల్‌లో తనిఖీలు చేశారు.వైద్యమండలి అధికారులు తనిఖీ చేసిన ఒక హాస్పిటల్ కు మేడ్చల్ జిల్లా అధికారి డాక్టర్ ఉమా గౌరీ శనివారం వెళ్లారు. వివరాలు సేకరించారు. హాస్పిటల్‌కు లైసెన్స్ రద్దు చేశారు. బోడుప్పల్ వెల్ విషెర్స్ హాస్పిటల్?కు వెళ్లి.. విచారించగా ఇక్కడ రిజిస్ట్రేషన్ సమయంలో గౌతమి అనే వైద్యురాలి పేరు ఉందని చెప్పారు.

కానీ.. గౌతమి అనే ఆమె రెండు సంవత్సరాలగా పై చదువులకు వెళ్లారని.. ఇప్పుడు లేరని తనిఖీల్లో తేలిందని ఉమా గౌరి చెప్పారు. ఇక్కడ ఫార్మాసిస్ట్ వైద్యం అందిస్తున్నారని, అందుకే హాస్పిటల్ లైసెన్స్ రద్దు చేశామని %ఐవీనీూ% తెలిపారు.అలానే అర్హతకు మించి వైద్యం అందిస్తున్న రక్షిత్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్?ను, పల్స్ క్లినిక్‌ను సీజ్ చేశారు. అర్హత లేకుండా వైద్యం అందించినా, అనుమతులు లేకుండా క్లినిక్?లు, హాస్పిటల్స్ నడిపినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని మేడ్చల్ జిల్లా %ఐవీనీూ% డాక్టర్ ఉమా గౌరి హెచ్చరించారు.


# జీహెచ్ఎంసీ కమిషనర్ సంచలన నిర్ణయం.. 27 మంది న్యాక్ ఇంజనీర్లు సస్పెండ్






**హైదరాబాద్ పెన్ పవర్:** గ్రేటర్ హైదరాబాబ్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్ ఇలంబర్తి సంచలన నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న 27 మంది న్యాక్ ఇంజనీర్లను ఉద్యోగాల నుంచి తొలగించారు. ఈ మేరకు ఆదివారం (మార్చి 23) ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు న్యాక్ ఇంజనీర్లుగా పని చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు న్యాక్ ఇంజనీర్లు అవినీతికి పాల్పడుతున్నట్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. న్యాక్ ఇంజనీర్లపై అవినీతి ఆరోపణలు రావడంతో కమిషనర్ ఇలంబరితి విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. విజిలెన్స్ విచారణలో 27 మంది న్యాక్ ఇంజనీర్లు అవినీతికి పాల్పడ్డట్లు తేలింది. విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా అవినీతికి పాల్పడ్డ 27 మంది న్యాక్ ఇంజనీర్లను కమిషనర్ ఇలంబర్తి ఉద్యోగాల నుంచి తొలగించారు. ఈ మేరకు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. అవినీతి ఆరోపణలపై ఒకేసారి 27 మందిని ఉద్యోగాల నుంచి తొలగించడం జీహెచ్ఎంసీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# నెల దాటినా దొరకని ఏడుగురి మృతదేహాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**నాగర్ కర్నూలు జిల్లా ఎస్ఎల్ బీసీ టన్నెల్ లో 8 మంది చిక్కుకుని నెల రోజులు గడిచినా ఆచూకీ లభించడం లేదు. ఇప్పటి వరకు ఒకరి మృతదేహం బయటపడింది. ఇంకా ఏడుగురి మృతదేహాల కోసం అధికారులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఘటనా స్థలంలో సిబ్బంది నెలరోజులుగా శథవిథాలుగా ప్రయత్నిస్తున్నారు. మరో వైపు సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకం కల్గకుండా ఉండేందుకు ప్రభుత్వం రూ.5 కోట్లు రిలీజ్ చేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఎడీఆర్ఫ్, ఆర్మీ వంటి విభాగాలతో సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించనున్నారు. అధికారులకు దిశానిర్దేశం చేయనున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22 ఉదయం ప్రమాదం జరిగింది. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో పది మంది కార్మికులు గాయపడ్డారు. బాధితులను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే మరో ఎనిమిది మంది గల్లంతయ్యారు. వీరిలో పంజాబ్ కు చెందిన గురుప్రీత్ సింగ్ మృతదేహాన్ని బయటకు తీశారు అధికారులు. ఇంకా ఏడుగురు మృతదేహాల కోసం సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

## డీలిమిటేషన్ మీటింగ్ ఒక డ్రామా



**హైదరాబాద్ పెన్ పవర్:**దక్షిణాదిన బీజేపీ బలోపేతం అవుతుందని భావించి అందరూ ఒక్కటయ్యారని రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ అన్నారు. దక్షిణాది రాష్ట్రాల డీ లిమిటేషన్ సమావేశం ఒక డ్రామాగా ఆయన అభివర్ణించారు. వచ్చే ఏడాది తమిళనాడు ఎన్నికలు జరుగుతున్నందున తాను విజయం సాధించడానికి స్టాలిన్ కొత్త ఎత్తుగడ డీ లిమిటేషన్ అంటూ వ్యాఖ్యానించారు.

**ఇద్దరూ ఒక్కటయి...**

డీ లిమిటేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయదని, సీట్ల సంఖ్య కూడా తగ్గదని అమిత్ షా చెప్పిన విషయాన్ని లక్ష్మణ్ గుర్తు చేశారు. డీలిమిటేషన్ సమావేశంలో తెలంగాణకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ఒక్కటయ్యాయని అన్నారు. కేవలం తమ స్వార్థ రాజకీయాల కోసం డీ లిమిటేషన్ డ్రామాను తెరపైకి తెచ్చారని లక్ష్మణ్ ఫైర్ అయ్యారు.

## అమెరికాలో ఘోరం.. భారత్‌కు చెందిన తండ్రీకూతుళ్లను తుపాకీతో కాల్చి చంపిన దుండగుడు!




**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికాలో ఘోరం జరిగింది. డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో భారత్‌కు చెందిన తండ్రీకూతుళ్లను ఓ దుండగుడు తుపాకీతో కాల్చి చంపేశాడు. వర్జీనియాలో గురువారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వర్జీనియాలోని అకోమాక్ కౌంటీలో డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లోకి గన్‌తో చొరబడిన దుండగుడు.. విచక్షణారహితంగా కాల్పులు జరిపినట్టు పోలీసులు తెలిపారు. ఈ కాల్పుల్లో గుజరాత్‌కు చెందిన ప్రదీప్ పటేల్ (56), ఆయన కుమార్తె ఊర్మి (24) తీవ్రంగా గాయపడ్డారు. ప్రదీప్ ఘటనాస్థలిలోనే మృతిచెందగా.. తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఊర్మి చనిపోయినట్టు పోలీసులు వెల్లడించారు. నిందితుడు జార్జ్ ఫ్రేజియర్ డెవాన్ వార్టన్ (44)ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.గురువారం ఉదయం మద్యం కొనుగోలు చేసేందుకు డిపార్ట్‌మెంటల్ స్టోర్‌కు వెళ్లిన నిందితుడు.. ముందురోజు రాత్రి త్వరగా ఎందుకు మూసేశారని ప్రశ్నించాడు. అనంతరం తన వెంట తెచ్చుకున్న తుపాకీతో ప్రదీప్ పటేల్, ఊర్మిపై కాల్పులకు తెగబడ్డాడు. గుజరాత్‌లోని మెహ్సానా జిల్లాకు చెందిన ప్రదీప్ పటేల్.. తన భార్య హన్స్‌బెన్, కుమార్తె ఊర్మితో కలిసి ఆరేళ్ల కిందట అమెరికాకు వెళ్లారు. అక్కడ తన బంధువు పరేశ్ పటేల్‌కు చెందిన డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లో పనిచేస్తున్నారు.పరేశ్ పటేల్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. "మా సోదరుడి భార్య, ఆమె తండ్రి షాపులో పనులు చేసుకుంటుండగా ఒక వ్యక్తి వచ్చి కాల్పులు జరిపాడు. ఏం జరిగిందో నాకు తెలియదు"అని అన్నారు. హతుడు ప్రదీప్ పటేల్‌కు మరో ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, వారిలో ఒకరు అహ్మదాబాద్ లో, ఇంకొకరు కెనడాలో ఉన్నారని చెప్పారు. ఈ జంట హత్యలు అమెరికాలోని భారతీయులను దిగ్భ్రాంతికి గురిచేశాయి.

# కష్టాలు తీరాలంటే ఈరోజు దరఖాస్తు చేయండి.. నిరుద్యోగులకు తీపికబురు




**హైదరాబాద్ పెన్ పవర్:**నేటి నుంచి ఈబీసీ నిరుద్యోగుల దరఖాస్తుల స్వీకరించనున్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకునే వీలుంది. రాజీవ్ యువవికాసం కింద ఈబీసీలకు ప్రత్యేక నిధులను ప్రభుత్వం కేటాయించిన నిధులను నిరుద్యోగులకు ఇవ్వనున్నారు. దరఖాస్తులు చేసుకునే కార్యక్రమం నేటి నుంచి నుంచి ప్రారంభమవుతుండటంతో తెలంణాలోని నిరుద్యోగులు తమ కష్టాలు తీర్చుకోవడానికి ఇది మంచి సమయం అని ప్రభుత్వం చెబుతుంది. అర్హులైన వారికి మూడు నుంచి ఐదు లక్షల రూపాయ వరకూ రుణం అందచేయనున్నారు. ఈ రుణంతో చిరు వ్యాపారాలను పెట్టుకునే వీలుంది. రేపు రాజీవ్ యువ వికాసం పథకంపై నిబంధనలు జారీ కానున్నాయని అధికారులు తెలిపారు.

**రాజీవ్ యువ వికాసం కింద..**


రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రారంభించారు.. నిరుద్యోగులకు అండగా నిలుస్తామని, స్వయం ఉపాధి కోసం రుణాలను అందచేస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం ప్రారంభించింది. ఈరోజు నుంచి నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాన్ని ప్రారంభించిన వెంటనే దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. నిరుద్యోగ యువత కోసం స్వయం ఉపాధి కోసం మూడు నుంచి ఐదు లక్షల రూపాయల రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు చేసుకునేందుకు నేటి నుంచి ఏప్రిల్ ఐదో తేదీ వరకూ గడువు విధించారు.

**ఆరువేల కోట్ల రూపాయలను...**

ఇందుకోసం ప్రభుత్వం ఆరు వేల కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం ఇప్పటికే బడ్జెట్ లో కేటాయించింది. ఎలాంటి ఉద్యోగం లేకుండా నిరుద్యోగిగా ఉన్న వారందరూ ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే అవకాశముంది. తమకు ఉన్న నైపుణ్యతలు, అర్హతలను కూడా దరఖాస్తులలో పొందుపర్చాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అందించాలన్న

లక్ష్యంతోనే ఈ పథకాన్ని ప్రారంభించారు. ఐదు లక్షలతో చిన్న తరహా వ్యాపారాలను ప్రారంభించుకునే వీలు కల్పించారు. తమ సొంత ఊళ్లోనే డిమాండ్ కు తగినట్లుగా వ్యాపారాలు చేసుకునే వీలుంది. ఇందుకు సంబంధించిన మార్కెటింగ్, అమ్మకం వంటి వాటిపై కూడా ప్రభుత్వం ఎంపికయిన నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వనుంది.

# టన్నెల్ లో మృతదేహాలు ... ఎండ్ కార్డు చెప్పేస్తారా?




**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో జరిగిన ప్రమాదంలో ఏడుగురు మృతదేహాలు ఇంకా లభ్యం కాలేదు. ప్రమాదం జరిగి నెల రోజులవుతున్నప్పటికీ ఇప్పటికీ మృతదేహాల ఆచూకీ మాత్రం లభించకపోవడం కొంత ఇబ్బందికరంగా మారింది. రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీశైలం టన్నెల్ ప్రమాదంపై సమీక్ష చేయనున్నారని తెలిసింది. ఆయన అధికారులతో సమీక్ష చేసిన తర్వాత కీలక నిర్ణయం తీసుకనే అవకాశముంది. టన్నెల్ లో సహాయక చర్యలు కొనసాగించాలా? లేదా? అన్న దానిపై రేపు స్పష్టత వచ్చే అవకాశముందని అధికార వర్గాలు వెల్లడించాయి.

**నెలరోజులు దాటుతున్నా...**

అయితే సహాయక చర్యలు చేపడుతున్నా, నెల రోజుల నుంచి అతీగతీ లేకపోవడంతో ఇంకెంత కాలం ఈ చర్యలు చేపడతామని సహాయక బృందాలు కూడా పెదవి విరుస్తున్నాయి. టన్నెల్ లో తప్పిపోయిన ఎనిమిది మందిలో కేవలం ఒక మృతదేహం మాత్రమే లభించడం, మిగిలినవి ఎంతగా శ్రమిస్తున్నా జాడ తెలియకపోవడంతో సహాయక బృందాల్లోనూ నిరాశ ఆవరించి ఉందని చెప్పాలి. సుదీర్ఘంగా నెల రోజుల నుంచి నిరంతరం శ్రమిస్తున్నా ఏడుగురు మృతదేహాల ఆచూకీ దొరకకపోవడంతో వారి నుంచి కూడా తమ ప్రయత్నాలు అన్నీ చేశామని, ఇక ఏం చేయాలన్న ప్రశ్న తలెత్తుంది.

**అన్ని రకాలుగా చర్యలు...**

అన్ని రకాలుగా గాలింపు చర్యలు సహాయక బృందాలు చేపడుతున్నాయి. కేరళ నుంచి శు నకాలను రప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో రోబోలను రప్పించారు. అయినా వాటివెలికి తీత సాధ్యం కావడంలేదు. దీనికి ఎండింగ్ ఎప్పుడన్నది వారికి అర్థం కావడం లేదు. చేయాల్సిన పనులన్నీ చేసినా ఫలితం కనుచూపు మేరలో కనిపించకపోవడంతో ఇక దీనికి ముగింపు పలకాలా? వద్దా? అన్న మీమాసంలో ఉన్నతాధికారులు పడిపోయారు. బురద పేరుకుపోవడం, టీబీఎం శకలల తొలగింపు సాధ్యం కాకపోవడం, నీటి ఊట ఉబికి వస్తుండటంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారుతున్నాయి. రేపు టన్నెల్ లో జరిగిన ప్రమాదంపై సహాయక చర్యలు కొనసాగించాలా? వద్దా? అన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షలో తేలనుంది.